క్లుప్తంగా

రాజకీయ కక్ష సాధించటానికే కేసీఆర్‌కు నోటీసులు

నిజామాబాద్ రూరల్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపుల్లో భాగమేనని జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ సర్కార్ ఇలాంటి నోటీసులతో కుట్ర పన్నుతోందని ఓ ప్రకటనలో ఆయన ఆరోపించారు. ఎలాంటి కుట్రలనైనా తిప్పికొట్టే నైపుణ్యం బీఆర్ఎస్‌కు ఉందని, రేవంత్ సర్కార్ ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌పై తీగ మొక్కల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



సుభాష్‌నగర్: 'ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్' పేరుతో 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే స్పందించారు. నగరంలోని వినాయక్‌నగర్‌లోగల 100 ఫీట్ల రోడ్డుకు ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభంపైకి ఎగబాకిన తీగ జాతి మొక్కలను మంగళవారం తొలగించారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను శుభ్రం చేశారు. కాగా విద్యుత్ ప్రమాదంపై ప్రచురితమైన కథనం ద్వారా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పిచ్చిమొక్కలను తొలగించినందుకు 'సాక్షి'కి కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు.

'పది' సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతం

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో మంగళవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 179 మంది విద్యార్థులకుగాను 130 మంది విద్యార్థులు హాజరయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరికొండ: న్యావనంది, కొండాపూర్, జగదాంబ తండాలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. న్యావనందిలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రవీణ్, ఏఎంసీ డైరెక్టర్ ముత్తెన్న, నరేందర్, జనార్దన్, కొండాపూర్‌లో ఆకుల జగన్, శ్రీధర్, బుచ్చన్న, కిషోర్‌గౌడ్, గౌస్, చంద్రాగౌడ్, ఫారూఖ్, జగదాంబ తండాలో రవినాయక్, ప్రవీణ్, బలరాం, కిషన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: దుబ్బాకలో మంగళవారం 21 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతన్న, నాయకులు ప్రతాప్ గౌడ్, సంతోష్ రెడ్డి, సాయి, దశరథ్, ప్రేమ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభం

సిరికొండ: జగదాంబ తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రారంభించారు. భూమి పూజ చేసి ముగ్గు పోశారు. యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవినాయక్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్‌నాయక్, భూపతి, బలరాం, గోపాల్, గంగాధర్, లాల్‌సింగ్, గణేష్, రాయలు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రారంభించారు. నాయకులు కాట్‌పల్లి నర్సారెడ్డి, సొప్పరి వినోద్, వసంత్‌రావు, నట్ట తిరుపతి, జీపీ కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

డిచ్‌పల్లి: కమలాపూర్‌లో ఇళ్లు లేని 37 మంది పేదలకు మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించుకోవాలని సూచించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ న్యాస రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి సుమతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పెద్దోళ్ల శ్రీనివాస్, ఆశారెడ్డి, గోపాల్, రాజేందర్, పోచన్న, సాయిబాబా, అనిల్, తదితరులు పాల్గొన్నారు.





అధ్వానంగా కాలూరు- ఖానాపూర్ రోడ్డు

- ఆ మార్గంలో ఎక్కువగా పరిశ్రమలు ఉండటంతో ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

నిజామాబాద్ రూరల్ : నగరంలోని ఒకటో డివిజన్ పరిధిలో గల ఖానాపూర్ – కాలూర్ రోడ్డు అధ్వానంగా మారింది. ఆ మార్గంలో పది అడుగులకో గుంత ఏర్పడింది. రోడ్డంతా గుంతలమయం కావడం.. పరిశ్రమలు ఎక్కువగా ఉండటం.. భారీ వాహనాల రాకపోకలు ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాతివేళ గుంతలు కనిపించక ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మార్గంలో ఎక్కువగా రైస్ మిల్లులు ఉండటంతో వరి పొట్టు ప్రయాణికుల కళ్లలో పడుతోంది. కళ్లు పాడవడంతో పాటు ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రైస్ మిల్లుల వద్ద ఇష్టానుసారంగా లారీలు పార్కింగ్ చేయడంతో రాత్రివేళ ప్రయాణికులు వాటిని గమనించక ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు కూడా ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభం కాకముందే గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



కాలూరు- ఖానాపూర్ దారిలో ఏర్పడిన గుంతలు

అధికారులు చర్యలు చేపట్టాలి



ఖానాపూర్ – కాలూరు రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది. అధికారులు పట్టించుకుని సమస్యను సత్వరమే పరిష్కరించాలి. లేదంటే వర్షాకాలంలో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడతారు.

–అగ్గు భోజన్న, మాజీ సర్పంచ్, కాలూరు

రాత్రివేళ గుంతలు కనిపించడం లేదు



ఖానాపూర్, కాలూర్ రోడ్డు గుంతలమయంగా మారింది. రాత్రివేళ ఎక్కడ గుంత ఉందో తెలియడం లేదు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలి. ప్రమాదాలను నివారించాలి.

– కోర్వ గంగాధర్, మాజీ సర్పంచ్, ఖానాపూర్

భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

మోపాల్: రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తహసీల్దార్ రామేశ్వర్ సూచించారు. మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటిరోజు తాడెం, చిన్నాపూర్ గ్రామాల్లో నిర్వహించారు. తాడెంలో తహసీల్దార్ రామేశ్వర్ 24 దరఖాస్తులు, చిన్నాపూర్‌లో డీటీ సరళ 75 దరఖాస్తులను స్వీకరించారు. ఆర్ఐ రాజేశ్వర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సిరికొండ: రావుట్లలో తహసీల్దార్ రవీందర్‌రావు, గడ్కోల్‌లో ఉప తహసీల్దార్ ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు. రావుట్లలో 94, గడ్కోల్‌లో 153 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు.



తాడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రామేశ్వర్

ఎమ్మార్ఐ గంగరాజం, ఏఆర్ఐ నాగన్న, సిబ్బంది పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలంలోని సుద్దులం, కమలాపూర్ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు డిచ్‌పల్లి తహసీల్దార్ సతీష్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. తొలిరోజు సుద్దులం గ్రామంలో 78, కమలాపూర్‌లో 8 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఆర్ఐలు సంతోష్, భూపతి ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు

జక్రాన్‌పల్లి : నారాయణ్‌పేట్, మనోహరాబాద్ గ్రామాల్లో మంగళవారం రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. రెండు గ్రామాల్లో రైతుల నుంచి రెవిన్యూ అధికారులు అర్జీలను స్వీకరించారు. తహసీల్దార్ కిరణ్మయి, డిప్యూటీ తహసీల్దార్ దత్తాత్రి, ఆర్ఐ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ నవీన్, సర్వేయర్ డానియల్, రైతులు పాల్గొన్నారు.

సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్‌పై శిక్షణ

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ అంశాలపై రెండ్రోజుల శిక్షణా కార్యక్రమాన్ని డీఈవో అశోక్ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుందని, కేజీబీవీ, రెసిడెన్సియల్ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు హాజరయ్యారన్నారు. రెండు విడతల్లో విడతకు 45మంది చొప్పున ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నామని, పాఠశాలల్లో బాలికల రక్షణ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సమస్యల పట్ల స్పందించే లక్షణాలు, లైంగిక అరాచకాల నివారణ వంటి అనేక అంశాలపై శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలు పాఠశాలల్లో బాలికలకు వివరించి సమాజంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే ధైర్యం వారిలో కలిగించాలని సూచించారు. జీసీడీవో భాగ్యలక్ష్మి, పాఠశాల హెచ్ఎం శంకర్, ప్రజ్వల ఆర్పీలు పాల్గొన్నారు.



బోర్గాం(పి)లో మాట్లాడుతున్న డీఈవో అశోక్

కరపత్రాల విడుదల

నిజామాబాద్ అర్బన్: టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన బడిబాట కరపత్రాలను డీఈవో అశోక్ మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. అడ్మిషన్లను పెంచాలన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్, జిల్లా అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రాజారామ్, కార్యదర్శి సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

డిచ్‌పల్లి:ధర్మారం(బి)లో ఉపాధిహామీ నిధులు రూ. 15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఎంపీడీవో భూక్యా లింగం నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. డీసీసీ డెలిగేట్ వాసుబాబు, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, పార్టీ నాయకులు సింగు ప్రవీణ్, మురళి, పిచ్చేశ్వరరావు, తిరుపతి, సోమ్‌నాథ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


ఉత్తమ ప్రిన్సిపాళ్లకు సన్మానం



సుభాష్‌నగర్ : నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో 2024–25 విద్యాసంవత్సరంలో మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రిన్సిపాళ్లను గురుకులాల కార్యదర్శి సైదులు మంగళవారం హైదరాబాద్‌లో శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఆర్‌సీవో సత్యనాథ్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు వేముల మురళీ(కంజర్), నరేష్ గౌడ్(రాంపూర్), సృజన(ఆర్మూర్), పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో యోగా వాక్

డిచ్‌పల్లి: అంతర్జాతీయ యోగా దినోత్సవం దశాబ్ద వేడుకల్లో భాగంగా డిచ్‌పల్లి ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో యోగా వాక్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ.. 'ఒక భూమి – ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే నినాదంతో 11వ యోగా దినోత్సవాన్ని ఈ నెల 21న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయుర్వేద ప్రథమ చికిత్స ఆలయం యోగా ఇన్‌స్ట్రక్టర్లు ఓంసాయి, స్వప్న, బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన వ్యక్తి నరసయ్య

నిజామాబాద్ సిటీ: నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజా పోరాటాలు చేస్తూ బతికిన వ్యక్తి కామ్రేడ్ నాయక్‌వాడి నరసయ్య అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలోని అర్సపల్లి స్వగృహంలో నాయక్‌వాడి నర్సయ్య మృతిచెందారు. మృతివర్త తెలిసి వందల సంఖ్యలో కమ్యూనిస్టులు, ప్రజాసంఘాల నాయకులు అర్సపల్లికి తరలివచ్చారు. ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆకుల పాపయ్య మాట్లాడుతూ..నర్సయ్య న్యూడెమోక్రసీ పార్టీ తరపున అర్సపల్లి నుంచి కౌన్సిలర్‌గా, కార్పొరేటర్‌గా గెలిచారన్నారు. ఆయన తుది శ్వాస విడిచేంతవరకు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఆలోచించేవాడని అన్నారు.



నర్సయ్య అంతిమయాత్రలో పాల్గొన్న నేతలు

నకిలీ విత్తనాలను అరికట్టాలి

సిరికొండ: నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్ డిమాండ్ చేశారు. గడ్కోల్‌లో సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ కంపెనీల కంటే ప్రైవేటు కంపెనీలే 70 శాతం విత్తనాలను సరఫరా చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రైవేటు కంపెనీలు నాసిరకం విత్తనాలను అమ్ముతూ రైతులను నిలువు దోపిడి చేస్తున్నాయని తెలిపారు. గులాం హుస్సేన్, ఎల్లయ్య, చిన్న గంగాధర్ పాల్గొన్నారు.

అవగాహన కల్పించడం ద్వారా

హక్కులపై చైతన్యపర్చొచ్చు

నిజామాబాద్ లీగల్: లీగల్–మెట్రాలజీ చట్టం–2011పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వినియోగదారుల హక్కులపై చైతన్యపర్చవచ్చని భారత వినియోగదారుల సమాఖ్య సభ్యులు అభిప్రాయపడ్డారు. నగరంలో లీగల్–మెట్రాలజి నూతన కార్యాలయాన్ని వినియోగదారుల సమాఖ్య, వినియోగదారుల సంక్షేమ సమితి సభ్యులు సందర్శించి లీగల్, మెట్రాలజీ అధికారులతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా భారత వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.. కిరాణాషాపులు, సూపర్ మార్కెట్లు, ఆస్పత్రులు, బార్లు, తదితర వ్యాపార దుకాణాల్లో తూకాల్లో మోసాలతో పాటు ఎంఆర్‌పీ కన్నా ఎక్కువ వసూలు చేస్తున్న నేపథ్యంలో లీగల్ మెట్రాలజీ శాఖ క్రియాశీలకంగా ఉండాలని కోరారు. దీనికోసం ఛాంబర్ ఆఫ్ కామర్స్, వ్యవసాయ శాఖల సమన్వయంతో జూన్ 14 నుంచి అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. లీగల్ మెట్రాలజీ రూల్స్–2011ను పకడ్బందీగా అమలు చేయడంతోనే మోసాలను అరికట్టవచ్చని చెప్పారు. భారత వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్, నిజామాబాద్ జిల్లా ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్, ఉపాధ్యక్షుడు వీఎస్ వర్మ, కార్యదర్శులు గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్, యాటకర్ల దేవేష్ పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న వినియోగదారుల సమాఖ్య, సంక్షేమ సమితి సభ్యులు

నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

ఇందల్వాయి/ధర్పల్లి/జక్రాన్‌పల్లి: నాణ్యమైన విత్తనాల వాడకం వల్లే అధిక దిగుబడి సాధించగలమని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం ఇందల్వాయి, ధర్పల్లి, జక్రాన్‌పల్లి మండలాలలో నాణ్యమైన విత్తనం– రైతన్నకు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడి 15 శాతం వరకు పెరిగే అవకాశాలుంటాయని పేర్కొన్నారు. పరిశోధన కేంద్రం ద్వారా నాణ్యమైన విత్తనాన్ని సేకరించి సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని మూడేళ్ల వరకు వాడుకోవచ్చునని సూచించారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు నుంచి ఐదుగురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉత్పత్తి చేసిన విత్తనం అందిస్తామన్నారు. ఎంపికైన రైతులకు విత్తనాలు అందించారు.



ఇందల్వాయిలో విత్తనాలను పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త స్వప్న, ఏవో శ్రీకాంత్

పాఠశాలలపై చర్యలు తీసుకోండి

నిజామాబాద్ అర్బన్: అనుమతి లేకుండా కొనసాగుతున్న ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగం కన్వీనర్ శశిధర్ మాట్లాడుతూ.. కొన్ని పాఠశాలల్లో దుస్తులు, పుస్తకాలు విక్రయిస్తున్నారని ..వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలన్నారు. ఏబీవీపీ నగర కార్యదర్శి బాలకృష్ణ, దుర్గా దాస్, సిద్ధు, అంబరీష్, సన్నీ, ఈశ్వర్, శ్రీకాంత్, నితీష్, లక్ష్మణ్, రంజిత్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలో 33కేవీ టౌన్–1, 2 ఫీడర్లలో నిర్వహణ పనుల దృష్ట్యా బుధవారం ఉదయం 8 నుంచి 9.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–1, 2 ఏడీఈలు చంద్రశేఖర్, ప్రసాద్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మిర్చి కంపౌండ్ సబ్‌స్టేషన్ పరిధిలోని అశోక్‌నగర్, మహబూబాబాగ్, ఖోజా కాలనీ, ఇస్లాంపుర, ఎరుకలవాడ, నటరాజ్ కాలనీ, మక్కా మసీద్, నీలోఫర్ స్కూల్, తీన్ కమాన్, నిజాం కాలనీ, లలితామహల్, గంజ్ ఏరియా, శివాజీ చౌక్‌లో విద్యుత్ సరఫరా ఉండబోదన్నారు.

6న ఉచిత కంటి వైద్య పరీక్షలు

నిజామాబాద్‌నాగారం: తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(నిజామాబాద్), అగర్వాల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ నెల 6న ఉచిత కంటి వైద్య పరీక్షలు సుభాష్‌నగర్‌లోగల పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు రామ్మోహన్‌రావు తెలిపారు. ఈహెచ్ఎస్‌తో పాటు ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నవారు, వారిపై ఆధారపడిన వారు కూడా ఈ పరీక్షలు చేయించుకోవచ్చని, ఆపరేషన్ అవసరమైతే ఈహెచ్ఎస్, సీజీహెచ్ఎస్, ఆల్ ఇన్సూరెన్స్ లబ్ధిదారులకు ఉచితంగా చేయనున్నట్లు వెల్లడించారు. ఇతర వివరాలకు 94401 40300, 97045 95757 నెంబర్లను సంప్రదించాలన్నారు.

21 వరకు ఐటీఐలో అడ్మిషన్లు

నిజామాబాద్‌అర్బన్: ఐటీఐలో ఈనెల 21 వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ఐటీఐ బాలుర ప్రిన్సిపల్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఉపాధి కల్పన శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఐటీఐ కేంద్రాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చునన్నారు. జిల్లాలోని ఐదు ప్రభుత్వ ఐటీఐల్లో, మూడు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, ప్రైవేట్ ఐటీఐల్లో 14 సంవత్సరాలకుపైబడిన అభ్యర్థులు అడ్మిషన్లు పొందవచ్చునన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదవ తరగతి మెమో, పుట్టిన తేదీ, ఆధార్‌కార్డులతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 99481 95654.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,800	వెండి(కిలో)	1,03,500
22 క్యారెట్స్	90,280		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	26	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	35	60
జీరకాయ	50	70	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
జిర్నిసుకాయ	80	130	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	100	చామగడ్డ	30	50
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	30	50

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఖలేజా–10.25, 4.30, భైరవం–1.30, 7.35, 10.35
- స్క్రీన్-2 ఘటికాచలం(తెలుగు)–11.00, ఖలేజా(తెలుగు)–1.30, 7.30, 10.30, షష్టిపూర్తి(తెలుగు)–4.35
- స్క్రీన్-3 లవ్ కరు యా(హిందీ)–11.00, నరివెట్ట(తెలుగు)–1.30, ఘటికాచలం(తెలుగు)–4.20, సింగిల్(తెలుగు)–7.30, షష్టిపూర్తి(తెలుగు)–10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)–10.55, 7.20, కరాటే కిడ్ లెజెండ్స్(తెలుగు)–2.25, భూల్ చుక్ మాఫ్(హిందీ)–4.40, 10.50
- స్క్రీన్-2 భూల్ చుక్ మాఫ్(హిందీ)–11.00, సింగిల్(తెలుగు)–1.40, 7.35, భైరవం(తెలుగు)–4.25,10.20
- స్క్రీన్-3 కరాటే కిడ్ లెజెండ్స్(తెలుగు)–11.25, షష్టిపూర్తి(తెలుగు)–1.40, సింగిల్(తెలుగు)–4.50, కరాటే కిడ్ లెజెండ్స్(ఇంగ్లీష్)–7.45, 10.00
- స్క్రీన్ -4 ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(తెలుగు)–11.05, 4.15, 10.20

శుభం(తెలుగు)–1.35 ఖలేజా(తెలుగు)–6.45

లలితామహల్ భైరవం దేవి కరాటే కిడ్ లెజెండ్స్

నటరాజ్ కేసరి చాప్టర్–2 విజయ్ ఖలేజా

కోనోకార్పస్ చెట్ల నరికివేత



చెట్లు నరకక ముందు..



నరికివేసిన తర్వాత

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్ నుంచి న్యాల్‌కల్ వెళ్లే దారిలో రోడ్డు పక్కన కోనో కార్పస్ చెట్లు ఏపుగా పెరిగాయి. కోనో కార్పస్ చెట్ల వల్ల కలిగే దుష్ప్రయోజనాలపై 'సాక్షి' దినపత్రిక ఫొటో కథనాన్ని ప్రచురించడంతో రోడ్డు పక్కన వరుసగా ఉన్న కోనో కార్పస్ చెట్ల కొమ్మలను ఇలా నరికి వేశారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ప్రత్యేక పారిశుధ్య పనులు షురూ..!

నిజామాబాద్ సిటీ: నగరంలో ప్రత్యేక పారిశుధ్య పనులు ప్రారంభమయ్యాయి. మంగళవారం 10 డివిజన్లలో మున్సిపల్ శానిటరీ సిబ్బంది పనులు నిర్వహించారు. ఖానాపూర్, కాలూరు, మాణిక్‌భండార్, బోర్గాం(పి), పాంగ్రా, వినాయక్‌నగర్‌లో పనులు చేపట్టారు. ఇంటింటికి వెళ్లి తడి–పొడి చెత్త సేకరణ, డ్రైనేజీలు శుభ్రం చేయడం, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల పరిశీలన, ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కల తొలగింపు వంటి పనులు చేశారు. దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ పర్యవేక్షించారు. ఏఎంసీ జయకుమార్, సానిటరీ సూపర్‌వైజర్ సాజిద్ అలీ, ఇన్‌స్పెక్టర్లు షాదుల్లా, సునీల్, కృష్ణ, జవాన్లు, తదితరులున్నారు.



రైతులు సద్వినియోగం చేసుకోవాలి



నిజామాబాద్ అర్బన్: భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ పేర్కొన్నారు మంగళవారం కంఠేశ్వర్‌లోని సీఎస్ఐ పాఠశాలలో నార్త్ మండల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు గల కొన్నేరుగా ఎదుర్కొంటున్న సమస్యలను భూభారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. అనంతరం రైతులు అందించిన దరఖాస్తులను ఇన్‌చార్జి తహసీల్దార్ విజయకాంత రావు స్వీకరించారు.

క్యూబాకు సంఘీభావాన్ని ప్రకటిద్దాం

నిజామాబాద్ సిటీ: క్యూబాపై అమెరికా ఆంక్షలు విధిస్తూ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నదని, ప్రజాస్వామికవాదులు క్యూబాకు సంఘీభావం ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు కోరారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సోషలిస్టు వ్యవస్థను నిర్మిస్తున్న క్యూబా దేశాన్ని కాపాడుకోవాలన్నారు. ఈనెల 4, 5 తేదీలలో విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.